క్లుప్తంగా

గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూర్ (ఎస్) : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మండల పరిధిలోని పాతసూర్యాపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు సోమవారం తీవ్రంగా గాయపడ్డాడు. పాతసూర్యాపేటకు చెందిన గోపగాని సైదులు రోజువారీగా తాటిచెట్టు ఎక్కగా.. ప్రమాదవశాత్తు కాలు జారడంతో కిందపడ్డారు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



అర్వపల్లిలోని కేజీబీవీలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న జ్ఞానసుందర్

అర్వపల్లి : బాలికలు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, తుంగతుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. సోమవారం అర్వపల్లిలోని కేజీబీవీలో బాలికలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని హైస్కూళ్లలో పిల్లలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరాణి, సీఆర్టీలు విజయశ్రీ, రేణుక, భవాని, ఇందిరజ్యోతి పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

తుంగతుర్తి : హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని వీఎన్ భవనంలో నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. కార్మికులకు రైతులకు మేలు చేయకుండా కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రాయితీలు ఇస్తూ మోదీ కొమ్ముకాస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శులు కల్లేపల్లి భాస్కర్, ఉప్పలయ్య, శ్రీనివాసు, నాయకులు పల్లా సుదర్శన్, కడెం లింగయ్య, ముత్తయ్య, ఎల్లయ్య, సోమయ్య, యాదగిరి, లక్ష్మి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డులు



అవార్డు అందుకుంటున్న క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి లయన్స్ క్లబ్‌కు సోమవారం వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో పలు అవార్డులు వచ్చినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్ తెలిపారు. బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ స్క్రాబ్ బుక్ అవార్డు, బెస్ట్ సెక్రటరీ అవార్డు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు, బెస్ట్ బ్యానర్ అవార్డు, బెస్ట్ క్లబ్ అవార్డులు లభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, నాగానంద్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలలో కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సోమవారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, నూతనకల్, మద్దిరాల, అర్వపల్లి, నాగారం ఎస్ఐలు ప్రసాద్‌గౌడ్, వెంకన్న, అంజిరెడ్డి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం తిరుమలగిరిలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పేరాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు, నాయకులు గణేష్, తరుణ్‌యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటితొట్లు



డి.కొత్తపల్లిలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి



పస్తాలలో..

- నీటి వసతి కల్పించడంలో ఏళ్ల తరబడి నిర్లక్ష్యం
- ప్రతేడాది వేసవిలో మూగజీవాలకు తాగునిటికి తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నాగారం : మూగజీవాల దాహార్తిని తీర్చడానికి గ్రామాల్లో నీటితొట్లను నిర్మించిన అధికారులు.. వాటి నిర్వహణను మరిచారు. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటితొట్లు నేడు పూర్తిగా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరాయి. వేసవికాలం సమీపిస్తుండటంతో సమయానికి నీరు లభించక మూగజీవాలు గోసపడుతున్నాయి. మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో ఒక్కొక్క గ్రామానికి సుమారుగా 3నుంచి 4 నీటి తొట్లను ఉపాధి హామీ నిధులతో నిర్మించారు. ఒకటి, రెండు చోట్ల మినహా నీటి తొట్లన్ని అలంకారప్రాయంగానే మారాయి. నాగారం, గోపాలపురం, శాంతినగర్ గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లను రోడ్డు విస్తరణలో పూర్తిగా తొలగించారు. తిరిగి వీటిని అధికారులు పునర్మించలేదు. పసునూర్, పస్తాల, లక్ష్మాపురం, డి.కొత్తపల్లి తదితర గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు వినియోగంలో లేకపోవడంతో పూర్తిగా నిరుపయోగంగా మారాయి. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల దప్పికను తీర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నీటితొట్ల నిర్మాణం చేపట్టింది. కానీ నేడు ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. నీటితొట్లను నిర్మించిన అధికారులు వాటికి నీటి సరఫరా సౌకర్యం కల్పించపోవడంతో నేడు అవి పూర్తిగా నిరుపయోగంగా మారుతూ శిథిలావస్థకు చేరుతున్నాయి. రైతులు తమ పశువులకు, గొర్రెలకు, మేకలకు నీరు తాపడానికి దూర ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి తొట్లకు నీటి సౌకర్యం కల్పించాలని, వేసవిలో మూగ జీవాల దాహార్తి తీర్చాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

నీటితొట్లను వినియోగంలోకి తేవాలి



గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు అలంకారప్రాయంగానే మారాయి. ఎండలు ప్రారంభం కావడంతో పశువులకు నీరు దొరకడం లేదు. గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. రైతులు పశువులకు నీటిని తాపించేందుకు చెరువులు, కుంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి నీటితొట్లను వినియోగంలోకి తీసుకురావాలి.

– సంకటి వెంకటేశ్వర్లు, రైతు, పసునూర్

ప్రజలను మోసం చేసిన కేసీఆర్



భానుపురి : ర్యాలీలో పాల్గొన్న నాయకులు



ఆత్మకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : నమ్మి అధికారాన్ని అప్పగిస్తే కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ విమర్శించారు. హైదరాబాద్‌లో మార్చి 10న జరిగే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సూర్యాపేట పట్టణంలో జనసమితి కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాండ్రా మల్లయ్య, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్, చంద్రకాంత, కంబాలపల్లి శ్రీనివాస్, వీరే, వినయ్‌గౌడ్, దేవత సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను కాపాడుకుందాం

ఆత్మకూర్ (ఎస్) : మిలియన్ మార్చ్ స్ఫూర్తితో కేసీఆర్ ద్రోహపూరిత, అవినీతి నియంతృత్వ పాలనపై మరోపోరాటం చేసి తెలంగాణను కాపాడుకుందాం అని తెలంగాణ జనసమితి యూత్ మండలం అధ్యక్షుడు యాకూబ్ రెడ్డి పిలుపునిచ్చారు. మార్చి 10న హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, వెంకన్న, బంటు అజయ్, మధు, జానీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రావు

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్లలో ఈ నెల 7 నుంచి 10 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మండల పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు అన్నారు. మంగళవారం గ్రామంలోని శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రూ.50 లక్షలు మంజూరు చేశారని, త్వరలోనే నూతన ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మీనర్సింహాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ముద్దా వెంకన్న, ఈఓ కుశలయ్య, పూజారులు నాగరాజాచార్యులు, శ్రవణ్ కుమారాచార్యులు, సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, ఉప సర్పంచ్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు శిగ వీరస్వామి, శిగ శ్రీను, కోడి శోభన బాబు, చిన్న వెంకన్న, సీతారామారావు, చందర్ రావు, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి



మద్దిరాల : విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల : ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగిఉండాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల కార్యదర్శి బొబ్బిలి రమేష్, గాజుల సతీష్, వెంకటేష్, నిమ్మ వెంకన్న, నగేష్, ప్రవీణ్, సురేష్‌లతో పాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మద్దిరాల, నూతనకల్లు జెడ్పీటీసీలు కన్న సురాంభ వీరన్నగౌడ్, కందాల దామోదర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, నల్లాని శ్రీనివాసరావు, సర్పంచ్ బర్పటి ఉపేందర్, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత, శ్రవణ్‌కుమార్, జిల్లా లీగల్‌సెల్ నాయకులు జిలకర్ర చంద్రమౌళి, రేట్నేని వెంకటయ్య, జన్నయ్య, తీగల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

తుంగతుర్తి : పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసి మాట్లాడారు. మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన తాటికొండ సోమలక్ష్మికి ఇటీవల ప్రభుత్వ నుంచి మంజూరైన రూ.22 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె భర్త తాటికొండ సీతయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కటకం వెంకటేశ్వర్లు, చెరుకు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



వినతిపత్రం ఇస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఆత్మకూర్ (ఎస్) : తమకు మూడు, నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని, వెంటనే జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సోమవారం ఎంపీడీఓ మల్సూర్ నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, మండల అధ్యక్షుడు బందారు సైదులు, పిడమర్తి ప్రసాద్, బొడ్డు పీటర్, బానోత్ శ్రీను, గుండ్లపల్లి రమేష్, సల్వాది రాజు, వెంకటేష్, వరికుప్పల నాగయ్య, బత్తుల రాములు, కొంగల వెంకన్న, పాపయ్య, సోమమ్మ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి



ప్రజావాణికి హాజరైన అధికారులు

నాగారం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వెబెక్స్ మీటింగ్ యాప్ ద్వారా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయిలోని అన్నిశాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో మండలం నుంచి వచ్చే ప్రజా వినతుల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దార శ్రీనివాస్, ఏఓ గణేష్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తో పేదల జీవితాల్లో వెలుగులు



తుంగతుర్తి : వెంపటిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుడిపాటి సైదులు



సూర్యాపేట రూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



నూతనకల్ : టీక్యాతండాలో కంటి పరీక్షలు..

తుంగతుర్తి : సీఎం కేసీఆర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం వెంపటి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఉపసర్పంచ్ బాషబోయిన వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్, డాక్టర్ శ్రీనివాస్‌నాయక్, హెచ్ఈఓ సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, యాదగిరి, కార్యదర్శి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : పేదలకు మెరుగైన కంటి వైద్యం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. సోమవారం ఇమాంపేటలో వారు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ పాముల ఉపేందర్, ఎంపీటీసీ మామిడి కిరణ్, వైద్యాధికారిణి స్రవంతి, అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఇందిర కోరారు. సోమవారం టీక్యాతండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా నర్సింహ, ఎంపీటీసీ లావుడ్యా సజ్జనాయక్, మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడలు దోహదం



బహుమతులు అందజేస్తున్న దుశ్చర్ల సత్యనారాయణ, అంబేద్కర్ తదితరులు

అర్వపల్లి : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడలు దోహదపడతాయని జలసాధన సమితి వ్యవస్థాపకుడు, ప్రముఖ పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. దిశ గ్రామీణాభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో గొల్లబోయిన పుష్పలత జ్ఞాపకార్థం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో హైస్కూల్, పీఎస్‌ల విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు సోమవారం బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. దిశ సంస్థ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో దిశ సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ గొల్లబోయిన అంబేద్కర్, ఎంఈఓ బాలునాయక్, హెచ్‌ఎంలు కె.తబిత, ఎస్.సుధాకర్, సామాజిక కార్యకర్త దడిపల్లి వెంకట్, యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, గొల్లబోయిన అక్కులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రజాపంథా నాయకులు

తుంగతుర్తి : దేశంలో బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో రాయల సుభాష్ చంద్రబోస్ ఏడవ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు . హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చి 10న జరిగే సభను జయప్రదం చేయాలని అన్నారు. కామ్రేడ్ రవన్న 7వ వర్ధంతి సందర్భంగా ఉపన్యాసాలు ఉంటాయని.. ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు ఎర్ర అఖిల్ కాసార్ల దుర్గయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పీవైఎల్ జిల్లా నాయకులు వేర్పుల కర్ణాకర్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు నిఖిల్, శోభన్, వెంకటేశ్వర్లు, హుస్సేన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

తుంగతుర్తి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం వెంపటిలో రూ.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు కొండగడుపుల నాగయ్య, తునికి సాయిలు, తునికి లక్ష్మమ్మ, చెరుకు పరమేష్, వార్డు సభ్యులు చంటి అంజయ్య, చిటిపాక శ్రీనివాస్, రచ్చ నవీన్, జెక్కి సతీష్, గ్రామపెద్దలు, గుండగాని అంజయ పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలు

తిరుమలగిరి : డెంటల్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 30 మందికి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, వైద్యాధికారి రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన అనాథ బాలిక అంతెన పూజకు గ్రామానికి చెందిన బైరెడ్డి విజయమ్మ–నాగార్జునరెడ్డి దంపతుల కుమారుడు బైరెడ్డి వివేక్‌రెడ్డి, కూతురు బైరెడ్డి సుష్మా సహాయ సహకారాలతో సోమవారం రూ. 40వేల చెక్కును గ్రామంలోని రామాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీ నివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, ఉప సర్పంచ్ మైసమ్మ, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున ఒంటెద్దు ఆదర్శ్‌రెడ్డి, సామ నరేందర్‌రెడ్డి, నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రావడంలేదని వంటలు బంద్

చివ్వెంల : తమకు బిల్లులు రావడం లేదని వట్టిఖమ్మంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సిబ్బంది వంటలు బంద్ చేశారు. దీంతో మంగళవారం ఉపాధ్యాయులు ఏజెన్సీ నిర్వాహకుల ఇళ్ల వద్దకు వెళ్లి వంటగది తాళాలు అడుగగా ఇవ్వకుండా నిర్లక్ష్యంతో మాట్లాడారు. దీంతో ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో వంట సామగ్రి తీసుకుని విద్యార్థుల సహాయంతో కిచిడి వండారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు చెరుకుపల్లి కిరణ్, కొండ కిరణ్‌లు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులతో మాట్లాడారు. మండల విద్యాధికారి గోపాల్‌రావుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణ చేసి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా వంటలు నిలిపివేయడం పట్ల ఏజెన్సీ నిర్వాహకులపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



మధ్యాహ్న భోజనం వండుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంక్షిప్తంగా..

నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట : పట్టణంలోని ఎన్టీఆర్ పార్కులో సోమవారం మార్బుల్స్ పాలిష్ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబ్బ ప్రేమ్, ప్రధాన కార్యదర్శిగా సిరపంగి బాలకృష్ణ, కోశాధికారిగా బోడ సురేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్యార శ్రీను, దుబ్బ శ్యామ్, నర్సి, విజయ్, ప్రసాద్, వెంకన్న, గంగయ్య, కమల్, వెంకన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

పెన్‌పహాడ్ : విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళన చెందొద్దని సూచించారు. పరీక్షల్లో ప్రశ్నపత్రాల సరళి, సులభ, కఠినతర ప్రశ్నలకు ఎలా జవాబు రాయాలో ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, జాన్ షరీఫ్, గుండా వెంకటేశ్వర్లు, జమాల్, ప్రభాకర్, ఉపేందర్, కృష్ణప్రియ, కేజీబీవీ ఎస్ఓ ఆసియా జబిన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



స్వామి నారాయణ్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న అన్నపూర్ణ

చివ్వెంల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మంగళవారం దురాజ్‌పల్లి గ్రామ శివారులోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాస్ ఆనంద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

తిరుమలగిరి : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెరుకు సుధాకర్‌రెడ్డి కొడుకు సుహాస్‌కు ఫోన్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేశాడని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. సోమవారం తిరుమలగిరిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చెరుకు సుధాకర్ ముఖ్యపాత్ర పోషించాడని, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేశారని అన్నారు. ఈ సమావేశంలో సామాజిక రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య, యాదగిరి, కిష్టునాయక్, శ్రీనునాయక్, లింగయ్య, మహేష్, విప్లవ్, కృష్ణమూర్తి, తరుణ్ పాల్గొన్నారు.

ఆలయానికి వెండి కుందులు అందజేత

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి గ్రామంలోని శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి ఆలయానికి అల్లం రవి–రజిత దంపతులు సోమవారం రూ.20వేల విలువ చేసే వెండి కుందులు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెర్రిపోతుల భిక్షం గౌడ్, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, అర్చకులు మునగలేటి సంతోష్‌శర్మ, చింత కేశవులు, లింగయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



పెన్‌పహాడ్ : చీదెళ్లలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణల్లో అలరించారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్లు తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, హెచ్ఎం చిత్తలూరి రవీందర్, ఉపాధ్యాయులు చాంప్లానాయక్, నర్సయ్య, స్నేహలత, కృష్ణయ్య, కొండ వెంకన్న, మురళీకృష్ణ, ఎస్.వెంకన్న, మాధవి, రెహనాబేగం, సునంద, సైదులు, ప్రశాంతి, లలిత పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల, అన్నారం ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ నకిరేకంటి రవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంద్రయ్య, కృష్ణయ్య, ఉపాధ్యాయులు మేకల రాజశేఖర్, అడ్డి సరిత, రాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

చెక్కుబౌన్స్ కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలు

చివ్వెంల : చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ సూర్యాపేట జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సురేష్ మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేటకు చెందిన నల్లా సురేష్‌రెడ్డి వద్ద లునావత్ వెంకన్న 2017 సంవత్సరంలో రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించే క్రమంలో 2018 సంవత్సరంలో చెల్లని చెక్కు ఇవ్వడంతో, సురేష్‌రెడ్డి కోర్టును ఆశ్రయించాడు. పలువురు సాక్షులను విచారించిన న్యాయమూర్తి లూనవత్ వెంకన్నకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు, రూ.2 లక్షలు చెల్లించాలని తీర్పులో వెల్లడించారు.